# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్




మంగళవారం 11 జూన్ 2024 , పేజీలు 08


## ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్

**మంచిర్యాల ప్రతినిధి,జూన్10, సూర్య మేజర్ న్యూస్ :**



ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణంలోని గోపాల్వాడకు చెందిన మటూరి కమల తనకు క్యాతన్పల్లి శివారులో గల భూమిని ఆక్రమించుకొని అక్రమంగా చేసుకున్న మార్పిడి రద్దు చేసి గౌరవ న్యాయస్థానం తీర్పు ప్రకారం తన పేరిట పట్టా చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం అమరవాదికి చెందిన నంది తిరుపతి తన దరఖాస్తులో తన తండ్రి పేరిట గల భూమిని తమ పేరిట విరాసత్ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నెన్నెల మండలం కోనంపేట గ్రామస్తులు పుప్పాలవానిపేట శివారులో గల తమ భూములలో సి.ఎం.గిరి వికాసం పథకం క్రింద విద్యుత్ సౌకర్యంతో కూడి బోర్ మంజూరై బోర్ త్రవ్వకం పూర్తి అయిందని, తమ బోర్లకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడంలో ఉన్న ఇబ్బందులను పరిష్కరించి తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమిని మండల కేంద్రానికి చెందిన నాయిని చిన్నక్క తనకు మండలంలోని కమలాపూర్ శివారులో పట్టా భూమి ఉందని, ఇట్టి భూమి ఆన్లైన్లో బ్లాక్ లిస్టులో ఉందని, తొలగించి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూర్ మండలం సోమన్పల్లి గ్రామానికి చెందిన సిద్ది రాజయ్య తనకు గ్రామ శివారులో పట్టా భూమి ఉందని, ఇట్టి భూమి వివరాలను ధరణిలో నమోదు చేసి పట్టా పాస్పుస్తకం మంజూరు చేయగలరని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ మండలం ఆరెగూడ గ్రామానికి చెందిన శీలం సత్యనారాయణ తనకు మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలం టేకులపల్లి శివారులో తన తాతల నుండి వారసత్వంగా వస్తున్న భూమి ఉందని, ఇట్టి భూమి కొందరు ఆక్రమించుకొని అక్రమంగా పట్టా చేసుకున్నారని, ఈ పట్టాను రద్దు చేస్తూ తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు



3లో

## ప్రజా పిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాదు,10జూన్,సూర్య మేజర్ న్యూస్**



లోక్ సభ ఎన్నికలు ముగిసిన తరువాత మొదటిసారిగా సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణిలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి,వారి సమస్యలను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 62 అర్జీలను స్వీకరించారు.విద్యా, వైద్యం,వ్యవసాయ, పెన్షన్, రెవెన్యూ శాఖలకు సంబంధించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని అన్నారు .అనంతరం షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాల పోస్టర్ ను ఆవిష్కరించారు.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, జిల్లా అధికారులు, రెవిన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## వర్షాకాలంలో తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం

**నిర్మల్ జూన్ 10, సూర్య మేజర్ న్యూస్**

భారీవర్షాలు, వరదల వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వర్షాకాలం నేపథ్యంలో తీసుకోవలసిన చర్యలపై ఆమె రాష్ట్ర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వర్షాకాలం సమీపించినందున వరదల వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సిజినల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. క్లోరినేషన్ చేపట్టిన తర్వాతే ప్రజలకు త్రాగు నీటిని సరఫరా చేయాలని, పురాతన ఇండ్లలో నివాసం ఉంటున్న వారిని వెంటనే ఖాళీ చేయించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో జరుగుతున్న మిషన్ భగీరథ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని, ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు పంపిణీ చేయు ఏకరూప దుస్తుల తయారీ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. వర్షాకాలం ఇబ్బందులు ఏర్పడకుండా తీసుకుంటున్న చర్యలు, మిషన్ భగీరథ సర్వే, ఏకరూప దుస్తుల తయారీ వంటి అంశాలపై జిల్లాల వారీగా మంత్రి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా అదనపుకలెక్టర్ ఫైజాన్అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలో భారీ వర్షాలు, వరదల వలన ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా అవసరమైన ముందస్తు చర్యలు



తీసుకుంటున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ సర్వేను పకడ్బందీగా నిర్వహిస్తామని, నిర్ణిత గడువులోగా ఏకరూప దుస్తుల తయారీని పూర్తి చేస్తామని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జెడ్పీ సీఈవో గోవింద్, డీఆర్డీఓ విజయలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ సందీప్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి విత్తనాలను అధిక ధరలకు
# అమ్ముతున్న దుకాణాలపై చర్యలు తీసుకోవాలి

**- అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు**

**బెల్లంపల్లి, జూన్ 10, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా పత్తి విత్తనాలను నో స్టాక్ పేరుతో కృతిమ కొరత సృష్టించి ఎం ఆర్ పి కంటే అధిక ధరలకు పత్తి విత్తనాలను అమ్ముతున్న దుకాణాల పై చర్యలు తీసుకోవాలని ,జిల్లాలో రైతుల అమాయకత్వాన్ని అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో కొన్ని దుకాణాలు డీలర్లు సిండికేట్‌గా మారి, పత్తి విత్తనాలు లేవనే సాకుతో అధిక ధరలకు అమ్ముతున్నారని తమ దృష్టికి వచ్చిందని జిల్లా వ్యవసాయ అధికారులు నామమాత్రంగా తనిఖీలు చేస్తున్నారని, పూర్తిస్థాయిలో రైతులకు న్యాయం చేసే విషయంలో జిల్లా వ్యవసాయ అధికారులు పనిచేయాలని, జిల్లాలో విత్తనాల వివరాలను ఆయా దుకాణదారులు నోటీసు బోర్డుపై ఉంచాలని ,ప్రతి పత్తి విత్తనం ధర నోటీసు బోర్డుపై ఉంచాలని అంతే కాకుండా విత్తనాలు కొంటున్న రైతుల ఆధార్ కార్డుతో రైతులకు విత్తనాలు



అమ్మాలని, ఆ విధంగా జిల్లాలో కలెక్టర్ చొరవ తీసుకోని అధిక ధరలకు పత్తి విత్తనాలను అమ్ముతున్న దుకాణాలపై చర్యలు తీసుకోవాలని ,దుకాణదారుల లైసెన్స్ రద్దు చేయాలని ,రైతులు విత్తనాలు కొనేటప్పుడు రసీదు తీసుకోవాలని అన్నారు. ఇందులో కొండు బానేష్ మంచిర్యాల జిల్లా కార్యదర్శి, ఇందారపు రాజేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు,అల్లాలరామస్వామి,కె.సాయికుమార్ పాల్గొన్నారు.

### శ్రీనిధి నృత్యాలయం వేసవి శిక్షణ శిబిరం ఘనంగా ముగింపు వేడుకలు

**మంచిర్యాల టౌన్, జూన్ 10,సూర్య మేజర్ న్యూస్ :**



శ్రీనిధి నృత్యాలయం సీసీసీ నస్పూర్‌లో వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో భాగంగా నృత్య గురువు కాపుడి వసుధ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మందమర్రి పట్టణానికి చెందిన సునార్కర్ ఆరాధ్య శ్రీనిధి నృత్యాలయంలో శిక్షణ తీసుకొని నృత్య ప్రదర్శన చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా కు చెందిన ప్రముఖ కూచిపూడి కళా సంస్థ అయిన రుద్ర కూచిపూడి కళాక్షేత్రం యొక్క ప్రశంస పత్రంను రుద్ర కూచిపూడి కళాక్షేత్రం వ్యవస్థాపకులు మాచిరాజు రాజేష్ చేతుల మీదగా ప్రశంసాపత్రం సునార్కర్




ఆరాధ్య అందుకుంది.ఈ కార్యక్రమంలో నృత్య కళాకారుల అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సునార్కర్,రాంబాబు,నృత్య గురువులు మోహిని,గట్టు రేఖ,విద్యార్థుల తల్లితండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

### రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో రక్తము కొరత ఉందని తెలుసుకొని రక్తదానం చేసిన యువకులు




**మంచిర్యాల టౌన్, జూన్ 10,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల ప్రభుత్వ హాస్పిటల్ లోని రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకులో వేసవి కాలం కావున రక్తము ఇవ్వడానికి ఎవరు ముందుకు రావడంలేదని తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తము కొరత ఉందని,పిల్లలు మృత్యువతో పోరాడుతున్నారని తెలుసుకొని మందమరి పట్టణానికి చెందిన మాంటెసోరి స్కూల్ 2012 చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు స్పందించి,తలసేమియా పేషెంట్లకు రక్తదానం చేయాలని ముందుకు వచ్చి రక్తదానము చేసామని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరెంట్ హరిచంద్ర రెడ్డి హాజరై మాట్లాడుతూ రక్తదాతలను అభినందించారు.అనంతరం వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.రక్తదానం చేసిన అనంతరం యువకులు ఆర్గాన్ డొనేషన్ పత్రాలను రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్ కు అందజేశారు.హరిచంద్ర రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని స్వచ్ఛంద సేవ సంస్థలు,యువకులు ముందుకు వచ్చి మీ పుట్టినరోజు సందర్భంగా పెళ్లిరోజు సందర్భంగా రక్తదానం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్,తల సేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్, కంది సాయికుమార్,పోలు వర్షిత్,దుమ్మని శివ,సాయిరాం,కొక్కెర శ్రీకాంత్,చిర్ల విక్రమ్, అనుదీప్,గిరినాల సాయికుమార్,అరిగొల్ల వెంకటేష్,సాయి బాబా,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### వీడియో గ్రాఫర్ల
## వేతనాలు పెంచాలని కలెక్టర్‌కు వినతి

**బెల్లంపల్లి, జూన్ 10, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల విధులు నిర్వహించిన వీడియో గ్రాఫర్లకు రోజువారి ఇచ్చే వేతనాన్ని పెంచాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాహుల్‌కు వీడియోగ్రాఫర్లు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల విధులలో ఎలాంటి ఆటంకాలు ఇబ్బంది లేకుండా, ఎప్పటికప్పుడు జరిగే ప్రతి విషయాలను కవరేజ్ చేస్తూ నిరంతరం సేవలు చేశామని,దానికి ప్రతిఫలంగా రోజువారి ఇచ్చే వేతనం తక్కువ ఇస్తున్నారని,రాష్ట్రమంతటా ఒక విధానం కొనసాగితే మంచిర్యాల్‌లో మాత్రం దానికి భిన్నంగా ఉందని వాపోయారు. రాష్ట్రమంతా అమలవుతున్న వేతనం తమకు అందజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీడియో గ్రాఫర్లు ఉమారాజ్, విక్రమ్, అఖిల్,చరణ్‌రావ్,ఎలీషా,సాయి,సాయికుమార్‌సంపత్‌రాజు పాల్గొన్నారు.




### ఆదివాసిల రాజ్యాంగ హక్కులను
## పకడ్బందిగా అమలు చేయాలి
### -జైనూర్‌లో ధర్నా

**జైనూర్ మే 10 సూర్య మేజర్ న్యూస్**




జైనూర్ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను అధికారులు తుంగలో తొక్కివలస వచ్చిన ఇతరులకు వత్తాసు పలుకుతూ.ఆదివాసీ హక్కులను కాలరాస్తున్నా అధికారులపైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ సంఘాల సభ్యులు సోమవారం డిమాండ్ చేశారు. 1/70,పేసా చట్టాలను అమలు చేయవలసిన అధికారులు ఇతరులతో కుమ్మక్కై ఆదివాసి లకు అన్యాయం చేస్తున్నారనివిమర్శించారు.సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని వలస వచ్చిన ఇతరులను పంపించాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని ఆసిఫాబాద్ ఆర్డీవో కు అందించారు ఈ కార్యక్రమంలో ఆదివాసిసంక్షేమపరిషత్ ,ఆదివాసి మహిళ సంక్షేమ పరిషత్,రాయి సెంటర్ సభ్యులు,ఇతర సంఘాల భాధ్యులు తదితరులు ఉన్నారు.

### విద్యార్థినిని సన్మానించిన
## ఉపాధ్యాయ సంఘం నాయకులు



**వాంకిడి, జూన్ 10,సూర్య మేజర్ న్యూస్,**

జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ఆల్ ఇండియాస్థాయిలో 1782వ ర్యాంకు సాధించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన దుర్గం అర్జున్ను పీఆర్టీయు టిఎస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు సోమవారం శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇదే లక్ష్యంతో భవిష్యత్తులోని ఉన్నత స్థాయికి ఎదగాలని, మండలానికి, చదివిన విద్యాలయాలకు మంచి గుర్తి పు తీసుకురావాలని సూచించారు. పై చదువులకు తమ వంతుగా ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తానని పిఆర్టీయు నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మనుకుమార్, పిఆర్టీయు టిఎస్ మండల అధ్యక్షుడు ఉప్రే వినేష్, కార్యదర్శి జగదీష్, జెడ్పిఎస్ హెచ్ఎం నటరాజ్, అంబేద్కర్ సంఘం నాయకులు అశోక్ మహోల్కర్, సునిల్ దుర్గే, విజయ్ ఉప్రె, క్యాంరావు దుర్గె, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గురునులే నారాయణ, మండల యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, రోషన్, ప్రతాప్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఆదాలత్

**వాంకిడి, జూన్ 10, సూర్య మేజర్ న్యూస్,**

మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో నేడు విద్యుత్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఎఈ శ్రీకాంత్ ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటల నుంచి నిర్వహించే విద్యుత్ ఆదాలత్లో సమస్యలు పరిష్కరించనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు బిల్లులు, తదితర సమస్యలపై తక్షణ పరిష్కారం లభిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ అదాలత్ కార్యకరమానికి జిల్లా అధికారులు ఏఓ ఈశ్వర్, ఏఏఓ తుకారాం, ఏడిఈ శ్రీనివాస్ హాజరుకానున్నట్లు తెలిపారు.

# ప్రజావాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు





**ఆసిఫాబాద్ ప్రతినిధి 10 జూన్ సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో గల సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కాగజ్నగర్ రాజస్వ మండలాధికారి కాశబోయిన సురేష్ తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ దాసరివేణు మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సత్వరమే పరిష్కరించే దిశగా సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని తెలిపారు. రెబ్బెన మండలంలోని రాజారాం గ్రామానికి చెందిన గజ్జెల్లి సత్యమ్మ తన పేరిట గల మూడు ఎకరాల భూమికి పట్టాదారు పాసుపుస్తకం జారీ కొరకు దరఖాస్తు అందజేశారు. కాగజ్నగర్ మండలంలోని నజ్రుల్ నగర్కు చెందిన మధు కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలలో ఉపాధి కోసమై దరఖాస్తు అందజేశారు. జైనూర్ మండలం భూషిమెట్ట గ్రామానికి చెందిన బొల్లక్ దుర్పతబాయి తన పేరిట 'అటవీ హక్కు పత్రాలున్నా రైతు బంధు రావడం లేదని రైతు బంధు మంజూరీ కొరకు దరఖాస్తు అందజేశారు. కౌటాల మండలం గుండాయిపేట గ్రామానికి చెందిన ఎల్మాలే దశరథ్ తనపేరిట ఎనిమిది ఎకరాల పట్టా ఉన్నా మోకాపై 3 ఎకరాల భూమి మాత్రమే సాగుచేస్తున్నానని మిగతాభూమిని కొలతలు చేసి ఇప్పించుట కొరకు దరఖాస్తు అందజేశారు. సిర్పూర్ (యు) మండలం కోహినూర్కి చెందిన ఆత్రం శకుంతల కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో వంటమనిషికి బదులు స్వీపర్గా పనికల్పించమని దరఖాస్తు అందజేశారు. బెజ్జూరు మండలానికి చెందిన తులసీరామ్ తనకు అటవీశాఖ నుండి ఆరు సంవత్సరాల బీడి ఆకుల కమిషన్ ఇప్పించుట గురించి దరఖాస్తు అందజేశారు. జైనూర్ మండలం ఆశపల్లి గ్రామానికి చెందిన రాథోడ్ గుణవంత్ రావు 2012 డీఎస్సీలో ఎంపికయినందున తనకు హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఏజెన్సీ ఏరియా సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసి ఉద్యోగం ఇప్పించుట గురించి దరఖాస్తు అందజేశారు. బెజ్జూరు మండలంలోని పాపన్ పేటకు చెందిన భుజాడి లక్ష్మి తను సాగు చేస్తున్న భూమిని తన పేరిట పట్టా పాస్ పుస్తకం ఇప్పించుట గురించి దరఖాస్తు అందజేశారు. కెరమెరి మండలంలోని కొలాం కొఠారి గ్రామానికి చెందిన మడావి భీము తన సోదురుడి పేరిట ఉన్న భూమిలో తన వాటా ఉన్నందున వాటా భూమి ఇప్పించుట గురించి దరఖాస్తు అందజేశారు. బెజ్జూరు మండలం తుమ్మలగూడ గ్రామానికి చెందిన జాడి శంకర్ దివ్యాంగుల పింఛన్ మంజూరీ కొరకు దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా



**మంచిర్యాల టౌన్, జూన్ 10,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లాలోని 8 పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌లో విధులు నిర్వహిస్తున్న సుమారు 50 మంది కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ వర్కర్స్ కు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని కలెక్టర్ కార్యాలయంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ రాహుల్ కి మెమోరం ఇచ్చారు. ఈ సందర్భంగా డి బ్రహ్మనందం ( ఐఎఫ్‌టియు) భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ( ఎస్‌సిడిడి)లో కొనసాగుతున్న ప్రీ మెట్రిక్ హాస్టల్ వర్కర్స్ కు రాష్ట్ర ప్రభుత్వం జీ.వో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు 15600/-వేతనాలు చెల్లిస్తున్నారు. ఈ.ఎస్.ఐ,ఈ పి.ఎఫ్ అమలు చేస్తున్నారు. కానీ ఒకే శాఖకు చెందిన పోస్టు మెట్రిక్ హాస్టల్ లో పనిచేసే ఔట్ సోర్సింగ్ వర్కర్స్ కు కనీస వేతనాలు లేవు, ఈ.ఎస్.ఐ లేదు, ఈ పి.ఎఫ్ లేదు, ప్రతి నెల వేతనాలు చెల్లించడం లేదు. వేతనాలు ఎందుకు చెల్లించడం లేదని అధికారులను ప్రశ్నిస్తే బడ్జెట్ లేదంటున్నారు. బడ్జెట్ వస్తే బిల్లులు సకాలంలో రిలీజ్ కావడం లేదు. ట్రెజరీకు పంపించామని చెబుతున్నారు ఫ్రీజింగ్‌లో ఉన్నాయి అంటున్నారు. ఏజెన్సీ అకౌంట్లో ఎప్పుడు పడతాయో, ఏజెన్సీ ఎప్పుడు వర్కర్స్ అకౌంట్లో వేతనాలు జమ చేస్తాడు ఎవరికి తెలియని పరిస్థితిలో షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ఉంది. నాలుగు నెలలు,ఐదు నెలలైనా వేతనాలు చెల్లించని దౌర్భాగ్య పరిస్థితి కొనసాగుతుంది. కనుక ఇప్పటికైనా షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో పనిచేసే ఔట్ సోర్సింగ్ వర్కర్స్ కు జీ.వో. నెంబర్ - 60 ప్రకారం వేతనాలు అమలు చేసి ప్రతినెల 10వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలి. అలాగే ఈ. ఎస్. ఐ - ఈ. పి.ఎఫ్ అమలు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంపత్,రాజేశ్వరి,అనిత, మల్లేశ్వరి, సునీత, లక్ష్మి,పద్మ, ప్రేమలత, అనసూర్య,టి లక్ష్మి,కె లక్ష్మి,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని వినతి

### - ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీపక్ కుమార్

**బెల్లంపల్లి, జూన్ 10, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇటీవల జరిగిన మతప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై అధికార దుర్వినియోగం చేస్తూ తన సొంత కార్ కడిగిచుకున్న ప్రిన్సిపల్ డాక్టర్. టీ ఎస్ ప్రవీణ్ కుమార్ (ఎఫ్ ఎ సి) పై వెంటనే చర్యలు తీసుకోవాలి అని శాఖాపరమైన విచారణ అధికారిగా వచ్చిన ఐడి కాలేజ్ ప్రిన్సిపల్ చక్రపాణి కి వినతి పత్రం అందజేశారు. ఇలాంటి ప్రిన్సిపల్ ఉండడం వలన విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారు అని ఆరోపించారు. విద్యార్థులు స్కాలర్షిప్ ఫామ్ పై , బస్ పాస్ ఫామ్ పైన సంతకం కోసం వచ్చిన విద్యార్థులను దురుసుగా ప్రవర్తించి వారిని భయబ్రాంతులకు గురిచేస్తున్నారు అని తెలిపారు. కావున బెల్లంపల్లి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్. టీ ఎస్ ప్రవీణ్ కుమార్ ను వెంటనే సస్పెండ్ చేసి భవిష్యత్తులో ఇలా ఏ ప్రిన్సిపల్ కూడా ప్రవర్తించకుండ చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.



# పిల్లల వికాసానికి

## బ్రైటర్ మైండ్స్ శిబిరం నిర్వహించడం అభినందనీయం

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



**మంచిర్యాల,జూన్10, సూర్య మేజర్ న్యూస్ :**

పిల్లలు ఎలాంటి భావోద్వేగాలకు లోను కాకుండా భౌతిక, మానసిక వికాసానికి శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో బ్రైటర్ మైండ్స్ వేసవి శిక్షణ శిబిరం నిర్వహించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో శిక్షణ పొందిన పిల్లలు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలోని వివిధ రకాల మాధ్యమాలు, పరికరాలతో మనుషుల ఆలోచన శక్తి క్షీణిస్తుందని, చిన్నతనం నుండి పిల్లల మెదడుపై ఒత్తిడిని తగ్గిస్తూ వారు భావోద్వేగాలకు లోను కాకుండా విద్య, పోషకాహారం, భౌతిక, మానసిక వ్యాయామం, మంచి నిద్ర, ఆధ్యాత్మికమైన ప్రశాంత వాతావరణంలో పెరిగేలా కృషి చేయాలని తెలిపారు. బ్రైటర్ మైండ్స్ శిబిరంలో మెదడుకు వ్యాయామం, ప్రాణాయామం, యోగ, ముద్ర, జ్ఞాపకశక్తి / వినోద ఆటలు, చిత్రలేఖనం, మెదడు సంబంధిత ఆటలు ఆడించి పిల్లలను చైతన్యవంతులను చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ డా? వెంకటేష్ పాలకుల, జోనల్ కో-ఆర్డినేటర్ సతీష్ జంజిరాల తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం 11 జూన్ 2024

### రాబోవు వర్షాకాలంలో

## ప్రజారోగ్య అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**



**ఆసిఫాబాద్ ప్రతినిధి 10 జూన్ సూర్య మేజర్ న్యూస్**

రాబోయే వర్షాకాలంలో ప్రజారోగ్య అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి ఇతర శాఖల కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు), పంచాయితీ, గ్రామీణ అభివృద్ధి జిల్లా అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పంచాయితీ కార్యదర్శులతో వరదలు, త్రాగునీరు, పారిశుధ్యం, విష జ్వరాల వ్యాప్తి నియంత్రణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో ప్రజల ఆరోగ్యం, రక్షణ అంశాలపై అధికారులు సమన్వయంతో పని చేసి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, మిషన్ భగీరథ ఈ. ఈ. వెంకటపతి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో త్రాగునీరు, పారిశుధ్య, సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరిగిందని తెలిపారు. వర్షాలు ప్రారంభం కంటే ముందే జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో పరిశుద్ధ పనులు చేపట్టడం జరిగిందని, మురుగు కాలువలను పూడికతీత పనులు, నివాస ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దోమలు వృద్ధి చెందకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించడంతోపాటు దోమలు వ్యాప్తి చెందకుండా ప్రతి వారం దోమల మందు పిచికారి చేయడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలంలో త్రాగునీటి వనరుల క్లోరినేషన్, ఓవర్ హెడ్ ట్యాంకులు శుభ్రపరచడం, కలుషిత నీరు త్రాగకుండా ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో మురికి గుంతలను పూడ్చడంపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సమీక్ష నిర్వహించడం జరిగిందని, జిల్లాలోని మారుమూల గ్రామాలలో వైద్య సిబ్బందిని అప్రమత్తం చేస్తూ తగు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 10 రోజుల్లో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్**

**మంచిర్యాల,జూన్10, సూర్య మేజర్‌న్యూస్ :**

జిల్లాలో మిషన్ భగీరథ పథకానికి సంబంధించి ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వే ప్రక్రియ 10 రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మిషన్ భగీరథ ఈ. ఈ. వెంకటేశ్వర్లుతో కలిసి జిల్లా పంచాయతీ, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఎ.పి.ఓ.లు, పంచాయతీ కార్యదర్శులు, టి.ఎ.లు,



ఎఫ్.ఎ.లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకంలోని



ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వేను మొబైల్ యాప్ ద్వారా 10 రోజులలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని నల్లా కనెక్షన్లు కలిగిన నివాసాలు, ఇంకా ఇవ్వవలసిన నల్లా కనెక్షన్లు, నూతనంగా నిర్మించబడిన నివాసాలకు ఇవ్వవలసిన నల్లా కనెక్షన్లు ఇతరత్రా పూర్తి వివరాలతో కూడిన సమాచారాన్ని జిల్లా వ్యాప్తంగా సేకరించి యాప్లో నమోదు చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రతి ఇంటికి వెళ్ళి ఇంటి యజమానితో పాటు కుటుంబ సభ్యుల ఆధార్ నంబర్లు, కులం, మహిళ / పురుషులు, చరవాణి ఇతర వివరాలు, నీటి సరఫరాకి సంబంధించి ఫొటోలు యాప్లో పొందుపరచాలని, పంచాయతీ కార్యదర్శులను సమన్వయం చేసుకొని ఇంటింటి సర్వేను 10 రోజులలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, అదనపు పంచాయతీ అధికారి, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారులు, ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్లు మల్లేష్, రాజేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు సువర్ణావకాశం



**కాసిపేట, జూన్ 10, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో ఉద్యోగాలు కలవు అని నిరుద్యోగులు అప్లై చేసుకోవాలని ప్రిన్సిపాల్ అందె నాగమల్లయ్య తెలిపారు. గంటల ప్రతి ప్రాధికన ఎకనామిక్స్, కామర్స్ సబ్జెక్టులను బోధించుటకు అనుభవం కలిగిన ఉపాధ్యాయులు కావలను అని, పిజిటి ఎకనామిక్స్ సబ్జెక్ట్ బోదించుటకు ఎంఎ ఎకనామిక్స్ తో పాటు బీఈడీ కలిగి ఉండాలని, పిజిటీ కామర్స్ బోధించుటకు ఎంకాం తో పాటు బీఈడీ ఉండాలని తెలిపారు. అనుభవం కలిగిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ప్రాధాన్యం ఇవ్వబడును అని, ఆసక్తి కల వారు ఈ నెల 11 వ తేది నుండి 13 వ తేదీ వరకు మోడల్ స్కూల్లో అప్లికేషన్ చేసుకోవాలని నాగమల్లయ్య తెలిపారు.

### అనుమతుల కోసం సమన్వయంతో

## ముందుకు సాగుదాం

**- పెండింగ్‌లో 24 రహదారులు**

**- జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 10 జూన్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని వివిధ రహదారులు టవర్ల నిర్మాణం కోసం కావలసిన అటవీ అనుమతుల కోసం అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్ టిబ్రేవాల్ అన్నారు. జిల్లాలోని వివిధ శాఖల ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న 24 రహదారులతో పాటు వివిధ టవర్ల నిర్మాణాలపై ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మితో కలిసి వివిధ శాఖల అధికారులతో తన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పెండింగ్‌లో ఉన్న రోడ్లలో రహదారులు భవనాల శాఖలో 12 అనుమతులు రావాల్సి ఉన్నాయని వీటిలో 11 కాంట్రాక్టర్ల వద్ద పెండింగ్ ఉన్నాయని, 1 రాష్ట్ర కార్యాలయంలో పెండింగ్‌లో ఉందని తెలిపారు. పంచాయతీరాజ్ విభాగంలో 7 రోడ్లకు గాను 5 రోడ్లు కాంట్రాక్టర్ వద్ద, 2 రహదారుల అనుమతులు మంత్రిత్వ శాఖ వద్ద పెండింగ్ లో ఉన్నట్లు తెలిపారు. ఐటీడీఏ పరిధిలో ఉన్న 5 రోడ్లకు కాంట్రాక్టర్ వద్ద పెండింగ్ ఉందని తెలిపారు. అలాగే జియో టవర్ నిర్మాణంలో భాగంగా 6లో 5 కాంట్రాక్టర్ వద్ద, 1 తన వద్ద పెండింగ్ ఉన్నట్లు వివరించారు బిఎస్ఎన్ఎల్, ఎయిర్టెల్ టవర్లకు సంబంధించి 7లో 4 కాంట్రాక్టర్ వద్ద, 2 మంత్రిత్వ శాఖ వద్ద, 1 జిల్లా కార్యాలయంలో పెండింగ్ ఉందన్నారు. జిల్లాలో వివిధ పనులకు సంబంధించి అటవీ శాఖ అనుమతులు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని అయితే దరఖాస్తులు సరైన విధంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఆయా శాఖలపై ఉంటుందన్నారు. టెండర్ ప్రారంభ ప్రక్రియలోనే అటవీశాఖ అనుమతి తీసుకొని పని ప్రారంభిస్తే ఇబ్బందులు కావన్నారు. వివిధ శాఖల అధికారులు ఈ విషయం తెలిసి కూడా అటవీ శాఖను దోషిగా ప్రజల వద్ద నిలబెట్టడం సరైన విధానం కాదన్నారు. వివిధ శాఖల నుండి వచ్చే ప్రతిపాదనలు పెండింగ్ లేకుండా చూస్తానని, ఎప్పటికప్పుడు అనుమతులు వచ్చే విధంగా రాష్ట్ర కార్యాలయంతో సంప్రదిస్తానని తెలిపారు. ఎమ్మెల్యే కోవలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కాకుండా అనుమతులు త్వరితగతిన వచ్చేలా చూడాలన్నారు. జిల్లాలో ఎక్కువగా అటవీ ప్రాంతంతో ముడిపడి ఉన్న రహదారులు ఉన్నాయని, వాటి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ రేంజ్ అధికారి అప్పలకొండ, రహదారులు భవనాలు శాఖ ఈఈ పెద్దన్న, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో అంగన్ వాడి అయా మృతి

**జైనూర్ మే 10 సూర్య మేజర్ న్యూస్**

సిర్పూర్( యు)మండలంలోని పాములవాడ గ్రామంలో అంగన్ వాడి ఆయాగ విధులు నిర్వహిస్తున్న కుడ్మేత మాల్కుబాయి ఆనారోగ్యంతో మృతి చెందారు,అనేక ఏళ్లుగా నిస్వార్ధంగా విధులు నిర్వహించి మంచిపేరుప్రతిష్టలు తీసుకోచ్చారని పలువురు నాయకులు అన్నారు. ప్రభుత్వం ద్వారఐసిడిఎస్ శాఖ ద్వార తక్షణ సహయాని జైనూర్ ఐసిడిఎస్ సిడిపిఓ ఇందిరా 10వేలరుపాయాలను అందించారు.ప్రభుత్వం ద్వార అన్ని బెనిపిట్స్ లను ఆమె కుటుంబానికి అందిస్తామని ఆమె అన్నారు.అదేవిధంగా పలువురు ప్రముఖులు మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాధవరావు,ఆదివాసి కాంగ్రెస్ జిల్లా చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ ,యంపిటిసి యాశ్వంత్ రావు,పలు సంఘాల నాయకులు.మాల్కుబాయి మరణించిన విషయం తెలుసుకోని గ్రామానికి వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



సూర్య

మంగళవారం 11 జూన్ 2024



# వర్షాకాలంలో విషజ్వరాల వ్యాప్తి నియంత్రించాలి

## - రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)



**మంచిర్యాల ప్రతినిధి,జూన్10, పూర్య మేజర్‌న్యూస్ :**

రానున్న వర్షాకాలంలో విషజ్వరాల వ్యాప్తిని పూర్తిగా నివారించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి పంచాయతీరాజ్ శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, కమీషనర్ అనతి రామ్చుందర్లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లా అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు), జిల్లా పంచాయతీ, గ్రామీణాభివృద్ధి, వైద్య-ఆరోగ్యశాఖ సంబంధిత



శాఖల అధికారులతో విషజ్వరాల వ్యాప్తి నియంత్రణ, త్రాగునీరు, పారిశుద్ధ్యం ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి మాట్లాడుతూ వర్షాకాలంలో విషజ్వరాలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవడంతో పాటు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, అంటు వ్యాధులైన అతిసార, కలరా, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యు ఇతరత్రా వ్యాధుల వ్యాప్తి నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని, దోమలు, ఈగలు వృద్ధి చెందకుండా లార్వా దశలోనే నిరోధించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మురుగు కాలువలలో చెత్తా, చెదారం పూడిక లేకుండా శుభ్రపరచాలని, నివాస ప్రాంతాలు, రోడ్లపై చెత్త, చెదారాన్ని డంపింగ్ యార్డుకు తరలించాలని, మురుగునీరు నిల్వ లేకుండా గుంతలను పూడ్చి, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, మంచినీటి పైపుల లీకేజి అరికట్టాలని తెలిపారు. నీటిని బాగా కాచి చల్లార్చి త్రాగే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని, డెంగ్యూ దోమల వృద్ధిని అరికట్టడంలో భాగంగా నివాస ప్రాంతాలలో ఖాళీ డబ్బాలు, టైర్లు, కొబ్బరి చిప్పలలో నీటి నిల్వలు లేకుండా వారంలో ఒక రోజు డ్రైడే పాటించాలని, త్రాగునీరు, ఆహారం తీసుకునే సమయంలో శుభ్రత పాటించాలని, నివాస, లోతట్టు ప్రాంతాలలో నీటి నిల్వలు తొలగించాలని, గుంతలను పూడ్చాలని, నీటి నిల్వ ప్రాంతాలలో ఆయిల్ బాల్స్, బ్లీచింగ్, ఫినాయిల్ పిచికారీ చేయాలని, ఫాగింగ్ ప్రతి రోజు సాయంత్రం చేయాలని, త్రాగునీటి వనరులు, ట్యాంకులను క్లోరినేషన్ చేయాలని తెలిపారు. వైద్య-ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించాలని, పరిసరాల పారిశుద్ధ్యంపై విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. వర్షాలు కురిసే సమయంలో ప్రజలకు నీరు, ఎత్తైన భవనాలు, చెట్లకు దూరంగా ఉండాలని, విద్యుత్ పరికరాల వాడకం నివారించాలని, పిడుగుపాటు సమయంలో మొబైల్ ఫోన్లు, ఇనుముతో చేయబడిన గొడుగులు వినియోగించకూడదని తెలిపారు. పిడుగుపాటుకు గురైన వారికి వెంటనే ప్రథమ చికిత్స అందించి కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్ మాట్లాడుతూ వర్షాకాలంలో జిల్లాలో ప్రజల రక్షణ కొరకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వరద ప్రభావిత లోతట్టు ప్రాంతాలను గుర్తించి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నీటి గుంతలు, మురుగు కాలువలు, రోడ్లపై వర్షపు నీటి నిల్వ ఉండకుండా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉరుములు, మెరుపుల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పిడుగుపాటుకు గురైన వారిని రక్షించేందుకు తీసుకోవలసిన చర్యలపై అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### పశువుల అక్రమ రవాణా

# నిరోధానికి పకడ్బందీ చర్యలు

## - జిల్లా పాలనాధికారి రాజర్షి షా



**ఆదిలాబాదు టౌన్,జూన్10,సూర్య మేజర్ న్యూస్ :**

పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు గట్టి నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా పాలనాధికారి అధికారులను ఆదేశించారు. బక్రీద్ వేడుకలను పురస్కరించుకుని జిల్లా



పాలనాధికారి ఛాంబర్‌లో సోమవారం జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జంతు సంక్షేమం, గోవధ నిషేధం పై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పశువుల అక్రమ రవాణా నిరోధం, జంతు సంక్షేమ నియమాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షిస్తూ, జిల్లా పాలనాధికారి సూచనలు చేశారు. జంతు సంక్షేమం కోసం ఉద్దేశించిన చట్టాలు పక్కాగా అమలయ్యేలా చూడాలని, సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని అన్నారు. గోవధ నిషేధ చట్టం ప్రకారం గోవధను నిషేధించినందున ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తూ, ఎక్కడ కూడా గోవధ జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లాలోని చెక్ పోస్టులను వద్ద ప్రత్యేకంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని, రెవెన్యూ, పోలీస్, రవాణా శాఖలకు చెందిన అధికారులు నిరంతరం నిఘా ఉండేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. నిబంధలు విరుద్ధంగా వివిధ వాహనాలలో పశువులను తరలిస్తే వెంటనే సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సీజ్ చేసిన పశువులకు స్థానికంగానే షెల్టర్ కల్పిస్తూ, వాటికి పశుగ్రాసం, నీటి వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో గోశాల నిర్వాహకుల సహకారం తీసుకోవాలని అన్నారు. పశువుల వారాంతపు సంతలలో నిబంధలు అనుగుణంగా, పశు సంరక్షణ చట్టానికి లోబడి క్రయవిక్రయాలు జరిగేలా చూడాలన్నారు. బక్రీద్ సందర్భంగా ఎక్కడబడితే అక్కడ పశువులను వధించకుండా కట్టడి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆదనపు ఎస్పీ సురేందర్ రావు, డిఎస్పీ జీవన్ రెడ్డి, ఆర్డీఓ జివాకార్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కిషన్, తహసీల్దార్లు, పంచాయితి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్లాస్టిక్ బాటిల్స్ వాడకం నిషేధం పై సమావేశం

కార్యాలయాల్లో, మందిరాలలో ఎక్కడ కూడా ప్లాస్టిక్ బాటిల్స్ వాడరాదని ఆదేశించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించినట్లు ఉత్తర్వులు జారీ చేసిందని, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వ కార్యాలయాలలో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించినట్లు తెలిపారు. ప్రతి కార్యాలయంలో ప్లాస్టిక్ నిషేధ ఆజ్ఞలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని హెచ్ఓడీలను ఆదేశించారు. అధికారిక కార్యక్రమాలు, సమావేశాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధ ఆజ్ఞలను అమలు చేయాలన్నారు. మండలాలు గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేయాలని ఆదేశించారు.

---

### కరాటే పోటీల్లో

## మెరిసిన శాంతినికేతన్ విద్యార్థులు


**కడెం,జూన్ 10, సూర్య మేజర్ న్యూస్ :**

కరీంనగర్‌లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర కరాటే పోటీల్లో శాంతి నికేతన్ విద్యాలయం విద్యార్థులు పాల్గొని విజయం సాధించారు. అందులో భాగంగా గోల్డ్ మెడల్ గోగర్ల రాజశేఖర్, జాదవ్ మహేష్, బుక్యా విఘ్నేష్ లు, సిల్వర్ మెడల్ ను రాథోడ్ మహేష్, గున్లా లక్ష్మణ్, అద్వల హర్షవర్ధన్‌లు, బ్రొంజ మెడల్‌ను గోగార్ల దీప్తి, రాథోడ్ మహేశ్వరి, జంగపల్లి కృష్ణవంశీ, జంగపల్లీ కృష్ణప్రసన్న,కున్సోత్ దీపక్, అడే ఆశ్వత్ నాయక్,లౌడ రామ్ చరణ్, కుమ్మరి మొక్షిత్,పుర్క వికష్ రాజ్‌లు సాధించారని పాఠశాల యాజమాన్యం తెలిపారు. సమ్మర్ స్పెషల్ క్యాంప్‌లో మొత్తం 15 మంది విద్యార్థులు మనోహర్ మాస్టర్ శిక్షణతో కేవలం 30 రోజుల్లో విజయం సాధించడంతో శాంతి నికేతన్ విద్యాలయం కరస్పాండెంట్ నిశితవిజయ్,ప్రినిపాల్ పద్మాకర్,లింగాపుర్ గ్రామస్థులు విద్యార్థులను అభినందించారు.




---

## ప్రొసీడింగ్ కాపీలు అందజేత



**ముధోల్,జూన్10, సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని కమల జిన్నింగ్ ఫ్యాక్టరీలో ముధోల్ ఆరే మరాఠా కమిటీ హాల్ నిర్మాణానికి ఆదివారం ముధోల్ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భోస్లే నారాయణ రావు పటేల్ రూ. 2 లక్షల నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీను నాయకులతో కలిసి సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ముధ్గల్ గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం రూ. 2.5 లక్షల నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీని గ్రామస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల గంగారెడ్డి, సీనియర్ నాయకులు కిషన్ పటేల్, పతంగే కిషన్, కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేటికీ వివక్షతకు గురవుతున్న మహిళలు

**మంచిర్యాల టౌన్, జూన్ 10,సూర్య మేజర్ న్యూస్ :**

సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు, ఆడపిల్లలకు నేటికీ సమాజంలో విలువ లేకుండా ఉందని, నేటికీ వారు వివక్షతకు గురవుతున్నారని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)జిల్లా గౌరవాధ్యక్షురాలు దాసరి రాజేశ్వరి, జిల్లా అధ్యక్షురాలు పోతు విజయ, జిల్లా ప్రధాన కార్యదర్శి సంకె రజిత లు ఆరోపించారు. జిల్లాలోని హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలో ఐద్వా నాయకురాలు రఫీయా అధ్యక్షతన హాజీపూర్ మండల సమావేశం నిర్వహించగా, ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడిచిపోయిన నేటికి మహిళలకు,ఆడపిల్లలకు రక్షణ కరువైందని ఆరోపించారు.జిల్లాలో సైతం మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, తమ బాధలను ధైర్యంగా చెప్పుకునే అవకాశం సైతం లేక మహిళలు మనోవేదన గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మహిళల,ఆడపిల్లల సమస్యలను ప్రభుత్వం,ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి,పరిష్కారం చేసే దిశగా ఐద్వా పని చేస్తుందని తెలిపారు.అనంతరం హాజీపూర్ మండల కమిటీని



ఎన్నుకున్నారు. హాజీపూర్ మండల కమిటీ గౌరవ అధ్యక్షురాలుగా పెంద్రం కళావతి, అధ్యక్షురాలుగా ఉగ్గే ఉమా, ప్రధాన కార్యదర్శిగా జి మానస, ఉపాధ్యక్షురాలుగా కే అర్చన, సహాయ కార్యదర్శిగా జి అనిత, కమిటీ సభ్యులుగా కే సులోచన, జి రాజుబాయి, నయిమున్నిసా, బి పద్మ, కె జయశ్రీ, ఏ స్వరూప తదితరులు ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

- ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ దుర్మరణం.
- కే ఎన్ ఆర్ సంస్థ,నిర్లక్ష్యంఅంటూ బందువుల ఆందోళన
- ఐదు గంటల పాటు రాస్తా రోకో
- సంఘటన స్థలానికి చేరుకున్న,ఎమ్మెల్యే అడిషనల్ ఎస్పీ
- బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్.



**బోథ్ జూన్ 10 ,సూర్య మేజర్ న్యూస్,**

మండలంలోని రోల్ మామడ,టోల్ ప్లాజా సమీపంలో జరిగిన నాలుగు వర్సల 44 జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.కే ఎన్ ఆర్ సంస్థ ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందిన సంఘటన




సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని శంక్రాపూర్ గ్రామానికి చెందిన జాదవ్ రాజు 30 కే ఎన్ ఆర్ సంస్థలో గత కొన్ని రోజులుగా ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. సోమవారం మధ్యాహ్నం రోడ్డు మధ్యలో ఉన్న మొక్కలకు ట్రాక్టర్ ట్యాంకర్ తో నీరు పోస్తున్న క్రమంలో ,రాజస్థాన్ పాసింగ్ ఉన్న లారి అతి వేగంతో వెనుక నుండి ట్రాక్టర్ ట్యాంకర్ డీ కొట్టింది దాంతో,ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ జాదవ్ రాజు,సంఘటన స్థలంలోనే మృతి చెందాడు.సమాచారం అందుకున్న కుటుంబీకులు, బంధువులు,గ్రామస్తులు, సంఘటన స్థలానికి చేరుకుని,కే ఎన్ ఆర్ సంస్థ యాజమాన్యం వల్లనే ఘోరం జరిగిపోయిందని, ఆరోపిస్తూ,శవాన్ని రోడ్డు పైనే ఉంచి అదే రోడ్డు పై ఆందోళనకు దిగి,రాస్తా రోకో నిర్వహించారు. దాదాపు ఐదు గంటల పాటు,చేసిన ధర్నా కార్యక్రమంలో వాహనాలు. ఐదు,ఆరు, కిలోమీటర్ల మేర దూరంలో వాహనాలు, ఆగిపోయాయి.బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్, అడిషనల్ ఎస్పీ కలిపించుకొని బాధితులకు, న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, విచారణ చేపట్టి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోథ్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య రెండు సంవత్సరాల కూతురు, ఉన్నట్లు స్థానికులు తెలిపారు.

# దేవాదాయ సహాయ కమిషనర్‌ను కలిసిన ముధోల్ ఎమ్మెల్యే



**ముధోల్, జూన్10,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ నియోజకవర్గంలో ప్రత్యేక దృష్టి సారించి దేవాలయాలను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని, ప్రజల్లో సాంస్కృతిక, సాంప్రదాయ, భక్తి భావజాలాలను నెలకొల్పడానికి కృషి చేయాలని, అదేవిధంగా నియోజకవర్గంలో టెండర్లు పూర్తి అయిన దేవాలయాలను అప్రూవల్ ఇవ్వాలని, నూతనంగా మంజూరైన దేవాలయాలకు టెండర్లు వేయాలని ఈ సందర్భంగా కోరినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట నాయకులు పాల్గొన్నారు.

# యాక్సిడెంట్ బాధితుడిని ఆస్పత్రికి తరలించిన మాజీ ఎమ్మెల్యే

**ముధోల్, జూన్10,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మానవత్వాన్ని చాటుకున్నారు. రోడ్డు ప్రమాదానికి గురైన క్షతగాత్రుడిని కాపాడి తన మానవత్వ దృక్పథాన్ని చాటుకున్నారు. సోమవారం ముధోల్ గ్రామ శివారులో టాక్లి గ్రామ సమీపంలో ఆటో, ద్విచక్రవాహనం ఢీకొనడంతో ద్విచక్ర వహనదారుడికి తీవ్ర గాయాలయ్యాయి. అదే మార్గంలో ప్రయాణిస్తున్న మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ రావు పటేల్ రోడ్డు ప్రమాదానికి గురైన క్షతగాత్రుడిని చూశారు. వెంటనే తన వాహనం దిగి గాయపడిన వాహనదారుని పరిశీలించి, అంబులెన్స్ ను పిలిపించి క్షతగాత్రుడిని భైంసా ఆసుపత్రికి తరలించారు. స్థానికులతో మాట్లాడి ప్రమాద కారణాలు అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాద ఘటన విషయంలో స్పందించిన మాజీ ఎమ్మెల్యే ను స్థానికులు ప్రశంశలు కురిపించారు.




### బీజేపీ లీగల్ సెల్ అధ్వర్యంలో

# న్యాయవాదుల సంబరాలు

**నిర్మల్ జూన్ 10, సూర్య మేజర్ న్యూస్**

దేశ ప్రధానిగా నరేంద్ర మోదీజీ మూడవ సారి అధికారం చేపట్టడంతో నిర్మల్ జిల్లా కేంద్రంలో బీజేపీ లీగల్ సెల్ అధ్వర్యంలో సోమవారం న్యాయవాదులు సంబరాలు చేసుకున్నారు. మిఠాయిలు పంపిణీ చేసి హర్షం వ్యక్తం చేశారు. ఇందులో జిల్లా కన్వీనర్ వి. వి రమణ రావు, న్యాయవాదులు శుభకరన్, నూనె గంగాధర్, ఓస మహేందర్, కొమ్మోజి రమణ, రాజేశ్వర్, రత్నం, రాజు, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ముధోల్,10జూన్,సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని అష్ట గ్రామంలో 2010-2011 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని జరుపుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న వి ద్యార్థులు 13 సంవత్సరాల తరువాత ఒకచోట కలుసుకోవడం ఎంతో సంతో షంగా ఉందని వారు తెలిపారు. ఇన్ని సంవత్సరాల తర్వాత నాటి స్నేహితు లను కలుసుకోవడంతో వారి ఆనందా నికి అవధులు లేకుండా పోయాయి. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరిం చుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా విద్యాబు ద్ధులు నేర్పించిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. దీంతో సాయంత్రం వరకు సందడిగా గడిపారు. స్నేహితులు ఎవరు కూడా ఆపదలో ఉంటే తప్పనిసరిగా సహా య సహకారాలు చేసుకోవాలని వారు నిశ్చయించుకున్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, భరత్, గంగాధర్, శ్యామ్, అన్వేష్, అజయ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో
# ప్రవేశాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం




**మందమర్రి టౌన్, జూన్ 10, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో 200 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి ఉన్న తల్లిదండ్రులు ప్రవేశాల కొరకు జూన్ 12 నుండి 31వ తారీకు లోపు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల కరస్పాండెంట్ ఎస్.శ్యాంసుందర్, ప్రధాన ఉపాధ్యాయుడు జె. పురుషోత్తం లు సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందమర్రి పట్టణంలోని సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాల కొరకు ఒకటో తరగతి నుండి పదొవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో సుమారు 200 సీట్లు ఖాళీగా ఉన్నాయని, మందమర్రి, రామకృష్ణాపూర్ ఏరియా పరిసర ప్రాంతాల వారు గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలకు బస్సు సౌకర్యంతో పాటు, నాణ్యమైన విద్యను అందించేందుకు పాఠశాలలో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కలదని, ఉచిత పుస్తకాలు, రక్షిత మంచి నీటి సౌకర్యంతో పాటు పలు సౌకర్యాలు కల్పిస్తున్నామని వారు తెలిపారు.

## లక్ష్యాలను అధిగమించేందుకు ప్రతి ఒక్కరు
# అంకితభావంతో పనిచేయాలి
### - జిఎం ఏ మనోహర్



**మందమర్రి టౌన్, జూన్ 10, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను అధిగమించేందుకు ప్రతి ఒక్కరు సమిష్టి కృషితో, అంకితభావంతో పనిచేయాలని ఏరియా జిఎం ఏ మనోహర్ సూచించారు. సోమవారం మందమర్రి ఏరియాలోని శాంతిఖని గనిని ఏరియా జిఎం ఏ మనోహర్ సందర్శించి గనికి సంబంధించిన మ్యాప్ లు, ప్లాన్ లను పరిశీలించారు. అనంతరం స్వయంగా గని లోకి దిగి, పని ప్రదేశాలను పర్యవేక్షించిన అనంతరం గనిలో ఉత్పత్తి పెంపొందించడానికి తీసుకోవలసిన చర్యలపై గని అధికారులకు జిఎం తగు సలహాలు సూచనలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శాంతిఖని గ్రూప్ ఏజెంట్ విజయ్ ప్రసాద్, గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, గ్రూప్ ఇంజనీర్ బసవరాజు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షలో ర్యాంక్ సాధించడం అభినందనీయం

**నిర్మల్ జూన్ 10, సూర్య మేజర్ న్యూస్**

నీట్ యూజీ పరీక్ష 2024 ఆల్ ఇండియా ఫలితాలలో నిర్మల్ జిల్లా కేంద్రంలోని వెంకటాపూర్ కు చెందిన సగ్గం అఖిల్ సాయి 1536 ర్యాంక్ సాధించాడు. సోమవారం నిర్మల్ ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు. నిరుపేద కుటుంబంలో జన్మించిన అఖిల్ సాయి నీట్ లో ఆల్ ఇండియా స్థాయిలో మంచి ర్యాంక్ సాధించడం అభినందనీయం అని కొనియాడారు.ఇందులో కౌన్సిలర్ పూరడి శ్రీకాంత్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రాజారెడ్డి, తదితరులున్నారు.

## పునఃప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమం
## - ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలి
## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**నిర్మల్ జూన్ 10, సూర్య మేజర్ న్యూస్**

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రజల అర్జీలను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి, దరఖాస్తుల పరిశీలన చేపట్టి ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ధరణి, రెవెన్యూ, వ్యవసాయం, కొత్త రేషన్ కార్డులు, ఫించన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, భూ సమస్యల వంటి అంశాలపై ఫిర్యాదులు అధికంగా వచ్చాయని సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డీ.ఆర్ఓ భుజంగ్ రావు, ఆర్డీఓ రత్నాకళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుడి మృతిపై విచారణ నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం

**క్యాతనపల్లి ,జూన్ 10, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తూ, అస్వస్థతకు గురై, మృతి చెందిన మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుడు వేముల రాజయ్య మృతిపై వెంటనే విచారణ నిర్వహించి, బాధ్యులపై చర్య తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ.., క్యాతనపల్లి మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తూ అస్వస్థతకు గురైన కార్మికుడిని ఆస్పత్రికి తరలించకుండా, ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆయన ఇంటికి తీసుకువెళ్లి, వదిలేశారని, కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకో వెళ్లేసరికి, మృతి చెందాడని తెలిపారు. సకాలంలో రాజయ్య ను ఆసుపత్రి తీసుకువెళ్తే, బతికే అవకాశాలు ఉండవచ్చునన్నారు. మున్సిపల్ అధికార నిర్లక్ష్యం మూలంగానే రాజయ్య మృతి చెందాడని ఆరోపించారు. గతంలో ఇదే మున్సిపల్ లో పనిచేసే ఇద్దరు కార్మికులు సైతం ప్రమాదానికి గురైయ్యారని గుర్తు చేశారు. అయినప్పటికీ అధికారులలో మార్పు రాలేదని, కార్మికుడి మృతికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. కార్మికుడు మృతిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా మృతి చెందిన కార్మికుడి కుటుంబంలో ఒక్కరికి పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని, కార్మికులందరికీ రక్షణ పరికరాలు ఇచ్చి, ప్రతి కార్మికుడికి ఇన్సూరెన్స్ చేయించాలని పేర్కొన్నారు.



## బెస్ట్ అవైలెబుల్ స్కూల్‌లలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి
## - కుంటోళ్ల వెంకటస్వామి తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు



**నిర్మల్ జూన్ 10, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ అయినటువంటి విజయ, రవి, వశిష్ట మోడల్ పాఠశాలల్లో బెస్ట్ అవైలబుల్ స్కీం లో ఎంపికైన విద్యార్థినీ విద్యార్థుల కు నాణ్యమైన విద్యను అందించాలి స్కూల్ యూనిఫామ్ షూ టై బెల్ట్ నోట్ బుక్స్ టెస్ట్ బుక్స్ స్కూల్ ఫీజు ట్యూషన్ ఫీజు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులు అందరికీ ప్రభుత్వమే వీరికి డబ్బులను అందిస్తుంది వీరికి అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ విధంగా ఆదుకోకుండా పక్క దారిన వీరికి సంబంధించిన నోట్ బుక్స్ స్కూల్ యూనిఫామ్ తదితర వీరికి సంబంధించిన వస్తువులను అమ్ముకుంటున్నారు ఇటువంటి పద్ధతిని మానుకోవాలని సోమవారం రోజు జిల్లా కలెక్టర్ కి మెమోరాండం అందజేయడం జరిగింది.లేనియెడల రాష్ట్ర ముఖ్యమంత్రికి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రికి, సాంఘిక సంక్షేమ శాఖ కమిషనర్ కు తెలియజేస్తామని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోళ్ల వెంకటస్వామి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలుపుచున్నాము అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్, జిల్లా ఉపాధ్యక్షులు ఈరోళ్ల పురుషోత్తం, నాని గైని భోజన్న, బక్కూరి రవీందర్ ,పట్టణ అధ్యక్షులు కత్తి నవీన్, ప్రధాన కార్యదర్శి జైల లింగయ్య, జిల్లా కోశాధికారి కోలా గాని రాజు,తలారి సురేందర్, సింగరి జగదీశ్వర్, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి వారసుల వయస్సు 35 నుండి 40 కి పెంచుతూ ఉత్తర్వులు జారీ
## - కార్మిక సంఘాలా ఐక్య పోరాట ఫలితం

**మందమర్రి టౌన్, జూన్ 10, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి కార్మికుల ఆకాంక్ష మేరకు, కార్మిక సంఘాలా ఐక్య పోరాట ఫలితంగా కార్మికుల వారసుల ఉద్యోగ వయస్సు 35 నుండి 40 కి పెంచుతూ సింగరేణి యాజమాన్యం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సింగరేణి ఉద్యోగుల వారసుల ఉద్యోగ వయస్సు 35 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలకు పెంచాలని కార్మికులు, కార్మిక సంఘాలా ఐక్య పోరాట ఫలితంగా నేడు సింగరేణి యాజమాన్యం వారసుల వయస్సును పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో సింగరేణిలో సమ్మె జరిగిన సందర్భంలో సింగరేణిలోని ఐదు జాతీయ కార్మిక సంఘాలు, అప్పటి గుర్తింపు సంఘంగా ఉన్న టిబిజికెఎస్ తో డిప్యూటీ సి ఎల్ సి సమావేశంలో చేసుకున్న సమ్మె ఒప్పందం మేరకు డిపెండెంట్ ఉద్యోగుల వయస్సు పెంపు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని యాజమాన్యం ఉత్తర్వులో పేర్కొంది. ఈ సందర్భంగా ఏఐటియుసి గౌరవ అధ్యక్షుడు, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ల కృషి ఫలితంగా కార్మికుల పిల్లల వయస్సు 40 సంవత్సరాలకు పెంచుతూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని, ముమ్మాటికీ ఇది ఏఐటీయూసీ విజయమని తెలిపారు. అదేవిధంగా ఐఎన్టీయూసీ నాయకుడు బి జనక్ ప్రసాద్ మాట్లాడుతూ ఐఎన్టియుసి యూనియన్, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ఎమ్మెల్యే ల కృషి ఫలితంగానే వయస్సు పెంపు ఉత్తర్వులు జారీ అయిందని తెలిపారు. సిఐటియు నాయకులు మాట్లాడుతూ కార్మికులు, కార్మిక సంఘాల ఐక్య పోరాట పలితంగానే విజయం సాధించామని చెప్పుకొచ్చారు.

# ప్రైవేట్ వ్యాపారానికి ముకుతాడు

**- ప్రైవేటు విద్యా సంస్థలలో యూనిఫామ్స్, షూస్, తదితర వ్యాపారాలు జరపొద్దని విద్యాశాఖ అధికారుల ఆదేశాలు**

**- పాఠ్య పుస్తకాల అమ్మకాలకు నిబంధనలతో వెసులుబాటు**



**ప్రైవేట్ విద్యాసంస్థల వ్యాపారానికి రాష్ట్ర విద్యాశాఖ ముక్కుతాడు. వేయడానికి చర్యలు చేపట్టింది. ఎట్టి పరిస్థితిలోనూ యూనిఫామ్స్, బ్యాగ్స్,షూస్ వంటి వాటి విక్రయాలు జరపొద్దని ఆదేశాలు జారీ అయ్యాయి. పుస్తకాల విక్రయాలు మాత్రం నిబంధనలకు లోబడి విక్రయించుకోవచ్చని సూచనప్రాయంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే విద్యా సంస్థల పట్ల అధికార యంత్రాంగం కఠినంగా వ్యవహరించనుంది.**

**బోథ్ జూన్ 10 సూర్య మేజర్ న్యూస్ ,**



ప్రైవేటు విద్యాసంస్థల వ్యాపారానికి అడ్డుకోట వేసేందుకు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవడానికి సన్నద్ధం అవుతున్నారు. ప్రత్యేకించి యూనిఫామ్స్, బ్యాగులు, షూస్, వంటి వాటికి సంబంధించి పాఠశాలల యాజమాన్యాలు ఎట్టి పరిస్థితు ల్లోనూ విక్రయాలు జరుపకూడదని ఆదేశాలు జారీ చేయగా.. నిబంధనలకు లోబడి పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలను ఎటువంటి లాభాపేక్ష ఆశించకుండా విక్రయించాలని ఆదేశించింది.జిల్లా వ్యాప్తంగా 700 కు పైగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. అదేవిధంగా జిల్లాలో 103 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. అందులో కొన్ని పాఠశాలలు పూర్తిస్థాయిలో విద్యార్థుల ప్రతి అవసరాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని సొమ్ము చేసుకోవడానికి ప్రాధాన్యతను ఇస్తుండడంతో.. ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెళ్లాయి. ఈ సమస్య రాష్ట్రవ్యాప్తంగా ఉండడంతో 2024-25 సంవత్సరం ప్రారంభానికి సన్నద్ధం అవుతున్న నేపథ్యంలో విద్యాశాఖ అధికారులు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాబాపేక్ష లేకుండా పాఠ్యపుస్తకాల విక్రయానికి అనుమతులు : ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్య, నోటు పుస్తకాల విక్రయాలు ఎటువంటి లాభాపేక్ష లేకుండా జరగాలి అని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.కంపెనీలు పాఠశాల యాజమాన్యాలకు ఉన్న రేటు కన్నా 20 నుండి 30% తక్కువ ధరలకు పాఠ్యపుస్తకాలను సరఫరా చేస్తాయి. కనీసం పాఠ్యపుస్తకాల ధరల్లో 20 శాతం తక్కువ ధరలకు విద్యార్థు లకు అమ్మాలని సూచనప్రాయంగా రాష్ట్ర ఉన్నత అధికారులు ఆయా జిల్లాల విద్యాశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పాఠ్యపుస్తకాలు అమ్ముకోవచ్చు అని వచ్చిన ఆదేశాలు ఇప్పటివి కావు.. గతంలో వచ్చినవి అని.. అయినప్పటికిని నిబంధనలకు లోబడి పాఠ్యపుస్తకాల విక్రయము జరగాలని రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయించింది.

**వాటిని అమ్మితే కఠిన చర్యలే..**

ప్రైవేటు పాఠశాలలల్లో యూనిఫార్మ్, షూస్, టై, బ్యాచ్, బెల్టులను అమ్మడానికి వీలు లేదు అని ఆదేశాలు జారీ అయ్యాయి. వీటిని అమ్మే పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉన్నతాధికారులు ఆయా జిల్లాల అధికారు లకు ఆదేశాలు జారీ చేశారు. దీనితో సొమ్ము చేసుకోవాలని ఆశిస్తున్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు మింగుడు పడని సమస్యగా మారుతుంది. ఈ విషయంపై ప్రైవేటు యాజమాన్యాలు, సంఘాల నాయకులు ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి మరి.

**ప్రభుత్వ నిబంధనలను అమలు చేస్తాం..:**

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తాము అని అదిలాబాద్ డీఈవో ప్రణిత తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను అన్ని ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు అను సరించాలి అని డిఇఓ తెలిపారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

## ఏజెన్సీ చట్టాలను సవరించాలి



**నిర్మల్ జూన్ 10, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలో ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక సంఘం నాయకులు సోమవారం సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజమల్లు మాట్లాడుతూ ఏజెన్సీ చట్టాలను సవరించి ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయాలన్నారు. రాబోయే పంచాయతీరాజ్ ఎన్నికల్లో ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష జరిపి ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో గోవింద్ నాయక్, ముత్తయ్య,శ్రీనివాస్, గంగాధర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుల ధ్రువపత్రాల పరిశీలన



**నిర్మల్ జూన్ 10, సూర్య మేజర్ న్యూస్**

భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులు ధ్రువ పత్రాల పరిశీలన పారదర్శకంగా నిర్వహిస్తున్నట్టు డీఈఓ రవీందర్ రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని సెయింట్ థామస్ స్కూల్ లో సోమవారం జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తూ మూడు సంవత్సరాల సర్వీస్ నిండిన భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల ఒరిజినల్ సేవా పుస్తకం, విద్యార్హతలకు సంబంధించిన నిజ దృవీకరణ పత్రాలు పరిశీలించారు.

## ప్రైవేటు పాఠశాలలో ఫీజులను నియంత్రించాలి



**నిర్మల్ జూన్ 10, సూర్య మేజర్ న్యూస్**

ప్రైవేటు పాఠశాలాల్లో ఫీజుల వ్యవహారంపై జిల్లా కలెక్టర్ ఒక ప్రత్యేక కమిటీ వేయాలని నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘము అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్ సోమవారం పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలు ప్రారంభం కాకముందే పుస్తకాలు, యూనిఫాం, తదితర వస్తువులను అమ్ముతూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నారని ఆరోపించారు. విద్యాశాఖ అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## పాముచ్చటగా మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టడంపై బీజేపీ శ్రేణులు సంబరాలు

**రామకృష్ణాపూర్, జూన్ 10, సూర్య మేజర్ న్యూస్.**

కేంద్రంలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించి మూడవసారి భారత ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం ఉత్సవ సందర్భంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల ప్రధాన కూడలి రాజీవ్ చౌకు బిజోన్ సెంటర్ రామాలయం సూపర్ బజార్ లో దీపావళి టపాకాయలు కాలుస్తూ బైక్ బిజెపి పార్టీ శ్రేణులు ఆనందోత్సవాల మధ్య ర్యాలీ తీయడం జరిగింది. పట్టణ అధ్యక్షులు వేముల అశోక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్కు వచ్చిన సీట్లు కేవలం 99 మాత్రమే పట్టుమని 100 సీట్లు కూడా సాధించలేకపోయింది కానీ భారతీయ జనతా పార్టీ మెజార్టీ సీట్లు సాధించలేకపోయినప్పటికీ దేశంలో అతిపెద్ద పార్టీగా అవతరించింది 240 స్థానాలు గెలుచుకుంది ఓటు బ్యాంకు కూడా నిలుపుకోకలిగింది 240 సీట్లు వచ్చినా బిజెపి కంటే 99 సీట్లు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఎక్కువ ఆనందపడుతుంది 100 లోపు సీట్లు రావడం కాంగ్రెస్కు ఇది మూడవసారి కానీ ఆ విషయం పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ మాత్రం ఇప్పుడు సంబరాలు చేసుకుంటుంది. బిజెపి మిత్రపక్షమైన ఎన్ డి ఎ కూటమి ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ సాధించడం గొప్ప విషయం అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఆర్ముల పోశం. కట్ట ఈశ్వర చారి. మాసు సత్యనారాయణ. బంగారు వేణుగోపాల్ .ఠాగూర్ దన్ సింగ్. కళాధర్ రెడ్డి.ముద్దసాని శ్రీనివాస్. వైద్య శ్రీనివాస్. ఓరుగంటి సాయి కృష్ణ. ముత్యాల ఎల్లేష్. సంతోష్ రామ్. మామిడాల రాజయ్య. దేవేందర్. నరసన్న. రంజిత్. నాగరాజు. తదితరలు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతి భా పూలె జాతీయ అవార్డు అందుకున్న ఆవిడపు ప్రణయ్ కుమార్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 10 జూన్ సూర్య మేజర్ న్యూస్**

బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో జూన్ 10 వ తేదీన పూణేలోని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ సాంస్కృతిక భవన్ లో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ వెస్టన్ ఇండియా బహుజన రైటర్స్ 4వ కాన్ఫిరెన్స్ లో మహాత్మ జ్యోతి భా పూలె జాతీయ అవార్డు ని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్ అందుకున్నారు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ ఆధ్వర్యంలో అందుకున్నారు ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయసులో మహాత్మ జ్యోతి భా పూలె సావిత్రి బాయి పూలె ఆలోచన విధానంతో ఆవిడపు ప్రణయ్ విద్యారంగా, నిరుద్యోగ సమస్యల పై పోరాడుతున్నారని సామజిక సేవా కార్యక్రమాలాలో కూడా తన దైన శైలిలో మంచి గుర్తింపు పొందారని చిన్న వయసులో సామజిక స్పృహతో బాధ్యతాయుతంగా విద్యార్థులు కి అండగా ఉండటం అభినందించవలసిన విషయం అని అన్నారు మహాత్మా జ్యోతిబా పూలె జాతీయ అవార్డు అందుకున్న ఆవిడపు ప్రణయ్ మాట్లాడుతూ తన సేవలని గుర్తించి అవార్డు ప్రధానం చేసినందుకు బహుజన సాహిత్య అకాడమీ వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి పలువురు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాటమ్మ రాంబాబు బహుజన సాహిత్య అకాడమీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బాదే వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

## విద్యాదాత అవార్డు అందుకున్న నిర్మల్ వాసి

**నిర్మల్ జూన్ 10, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలో గతంలో మీలో ఎవరు లక్షాధికారి కార్యక్రమాన్ని నిర్వహించిన తన్నూరు వెంకట్ రావు సోమవారం విద్యాదాత అవార్డు అందుకున్నారు. హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డు అందుకున్నారు. మీలో ఎవరు లక్షాధికారి కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మంచి ప్రతిభను గుర్తించినందుకు గాను ఈ అవార్డు అందజేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.